**Bible Stories for Children to Read and Color**

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

## 13-యేసు మరియు నికోదేము

(JESUS AND NICODEMUS)



సమర్పించినవారు


(JESUS AND NICODEMUS)

## *13-యేసు మరియు నికోదేము* (JESUS AND NICODEMUS)

*యోహాను 3:1-5, 14-18*

నికోదేము అను మనుష్యుడు యేసును గూర్చి ఎక్కువగా తెలుసుకొనగోరెను. కాని తాను యేసు దగ్గరకు వచ్చుట ప్రజలు చూచుట అతనికి ఇష్టములేదు. అందువలన రాత్రికాలమందు అతడు యేసును దర్శించెను. నికోదేము ఒక మంచి మనిషి. తన మంచితనము వలన మరియు మంచిగా ఉండుటకు ప్రయత్నించుటవలన తాను పరలోకమునకు వెళ్ళగలనని అతడు తలంచాడు. కాని ఒకడు పరలోక రాజ్యములో ప్రవేశించాలంటే అతడు క్రొత్తగా జన్మించాలని యేసు చెప్పెను. నికోదేము మరల శిశువుగా  జన్మించాలని యేసు ఉద్ధేశ్యము కాదు కాని క్రీస్తునందు నూతన జన్మ తిరిగి అతనికి అవసరమని యేసు ఉద్ధేశ్యము. ఎవరైనా యేసుని విశ్వసించినట్లయితే, యేసునందు విశ్వాసమును అతనికి ఇచ్చునది పరిశుద్ధాత్మదేవుడు. తిరిగి జన్మించుట అనగా అర్ధము ఇదే. యేసు ఈ విధముగా వివరించాడు. "ఒకడు నీటిమూలముగాను మరియు ఆత్మమూలముగాను జన్మించితేనేతప్ప దేవుని రాజ్యములో ప్రవేశింపలేడు." "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షించబడును." నికోదేము నిజమైన క్రీస్తు విశ్వాసిగా మారెను.  అందువలన యేసు శిలువపైమరణించినప్పుడు తన స్వంత సమాధిలో యేసు దేహమును  సమాధిచేయుటకు నిర్ణయించుకొని ఆయన దేహమును అడిగి తీసుకొనుటకు సిగ్గుపడలేదు.

యోహాను 1:36 లో ఉన్న ప్రాముఖ్యమైన వాక్యము యేసు నికోదేముతో మాట్లాడెను. "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను, కాగా తన అద్వితీయ కుమారునియందు విశ్వసించు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను."

ప్రార్థన

యేసూ! నీవు మాకొరకు ఈ లోకమునకు వచ్చి మేము నిత్యజీవములో ప్రవేశించుటకు మాకొరకు శిలువపై ఎత్తబడి మరణించినావు. అందుకొరకు నీకువందనములు. ఆమెన్.

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

యోహాను 3:14-15

"అరణ్యములో మోషే సర్పమును ఎలాగు ఎత్తెనో, అలాగే విశ్వసించు ప్రతివాడు నశింపక ఆయన ద్వారా నిత్యజీవము పొందునట్లు మనుష్య కుమారుడు ఎత్తబడవలెను."

## బైబిల్ లోని జీవులు

# తోడేలు



తోడేలు బలమైన, ధైర్యముగలిగిన మరియు చురుకైన జంతువు. ఇది చాలా ప్రమాదకరమైనది కూడా. ఇది తన కుటుంబములోని ఇతర తోడేళ్ళలకు ఎంతో సహాకారిగా ఉండును.

నికోదేము కూడా చాలావరకు ఈ తోడేలు మాదిరిగా ఉన్నాడు. అయన ధైర్యముగలిగిన, బలమైన మరియు చురుకైన నాయకుడుగా ఉన్నాడు. అతడు తన ప్రజల కొరకు ఎంతో సహకారిగా ఉన్నాడు. యేసు నిజమైన రక్షకుడో కాదో పరీక్షించేంత వరకు యేసు శిష్యుడుగా చేరుటకు నికోదేము కోరుకొనలేదు. ఆ తరువాత నికోదేము యేసుకు ఎంతో సహాయకారిగా ఉన్నాడు.



## యోహాను 3:16,17

16దేవుడు ఈ ప్రపంచప్రజల్ని ఎంతగానో ప్రేమిం
చాడు. తన ఒక్కగానొక్క కుమారుణ్ణి ఈ ప్రపంచం
లోకి పంపాడు. ఆయన్ని నమ్మిన వాళ్ళెవ్వరూ నాశనం
కాకూడదని, వాళ్ళు అనంత జీవితం పొందాలనీ ఆయన
ఉద్దేశ్యం. 17దేవుడు తన కుమారుని ద్వారా ఈ ప్రపం
చానికి రక్షణనివ్వటానికే గాని తీర్పు చెప్పటానికి పంప
లేదు.



Translated by CLCI Bible College Nidubrolu